క్లుప్తంగా

పాఠశాలకు బీరువాల వితరణ



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సోమవారం రూ.15 వేల విలువ గల రెండు బీరువాలను వితరణ చేశారు. హెచ్ఎం నరేందర్‌కు ఈ బీరువాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు క్లెం మోహన్ రెడ్డి, దుమ్మాజి శ్రీనివాస్, సుభాష్, ఎల్లాగౌడ్, గంగాధర్, శ్రీను, అశోక్, రమేష్, రాజేందర్, సుదర్శన్, సాయన్న పాల్గొన్నారు.

చెక్‌పోస్టు తనిఖీ

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ తనిఖీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణ జరగకుండా పోస్టును ఏర్పాటు చేశామని, 24 గంటల పాటు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తామన్నారు. రికార్డులు పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వేల్పూర్: జాన్కంపేట్‌లో ఎడ్ల మోహన్‌కు, వాడి గ్రామంలో గోలి రవికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, నాయకులు జి.గంగారెడ్డి, జేమ్స్ గంగారెడ్డి, సొడ శ్రీనివాస్, తాల్ల పద్మారావు, సొడ జయరాజ్, కిషోర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రికవరీ ఫోన్ల అందజేత

ఆర్మూర్: ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగుట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు సోమవారం ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ అందజేశారు. బాధితులు పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి ముగ్గురు బాధితులకు అప్పగించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



రుద్రూర్: కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మీదేవి, పెద్ద పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



రుద్రూర్: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం తహసీల్దార్ తారాబాయి, మండల అభివృద్ధి అధికారి భీంరావ్ భూమిపూజ చేశారు. మాజీ జెడ్పీటీసీ నరోజి గంగారాం, తాజా మాజీ సర్పంచ్ ఇందూరు చంద్రశేఖర్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, తదితరులున్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి సోమవారం కాంగ్రెస్ నాయకులు ముగ్గు వేశారు. సహకార సంఘం చైర్మన్ జక్క రాజేశ్వర్, తదితరులున్నారు.

నందిపేట్(ఆర్మూర్): వెల్మల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు. మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నేతలు రాజేందర్, మల్లేష్, శ్రీధర్, సురేష్ పాల్గొన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలను మంగళవారం అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, కాంగ్రెస్ నాయకులు సాయరెడ్డి, ధనుంజయ్, రాములు, జావీద్, కార్తీక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: వాడిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఏడుగురు లబ్ధిదారులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్ సోమవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రమేశ్, మహేందర్, అశోక్, సతీష్, కార్తీక్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

బోధన్, బాల్కొండ, ఆర్మూర్, బాన్సువాడ నియోజకవర్గాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆయా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జెండా వందనం చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. అమరుల త్యాగాల వల్లే నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారమైందని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



బోధన్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



బోధన్ మున్సిపల్‌లో.. కమిషనర్ నారాయణ



ఆర్మూర్‌లో.. మున్సిపల్ కమిషనర్ రాజు, సిబ్బంది



బోధన్‌లో.. తహసీల్దార్ విఠల్



ఆలూర్ తహసీల్ కార్యాలయంలో..



వేల్పూర్ సొసైటీలో.. డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి



డొంకేశ్వర్‌లో .. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్



సాలూరలో .. తహసీల్దార్ శశిభూషణ్



బోధన్‌లో.. ఎంపీడీవో బాలగంగాధర్, అధికారులు



బోధన్ కోర్టులో.. న్యాయమూర్తి శ్రీనివాస్



పొతంగల్‌లో.. తహసీల్దార్ గంగాధర్



రుద్రూర్‌లో.. తహసీల్దార్ తారాబాయి



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



నందిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



నవీపేట జీపీలో..



రెంజల్ తహసీల్ కార్యాలయంలో..

ఆర్మూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలని ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజాగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల సహకారం ఉంటే ఆర్మూర్ పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మానవహారం ఏర్పాటు చేసి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొంటామని అధికారులు, మెప్మా ఆర్పీలు ప్రతిజ్ఞ చేశారు. ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, మెప్మా ఆర్పీలు

వంద రోజుల ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహిస్తాం

బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. సోమవారం కార్యాచరణ ప్రణాళికపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని కమిషనర్ ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. పలు ప్రాంతాల్లో మురికి కాలువలు శుభ్రం చేశారు. ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. బల్దియా మేనేజర్ సుధాకర్, డీఈ యోగేష్, ఏఈలు మఖయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న బల్దియా అధికారులు

కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

బాల్కొండ: కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి మాట్లాడారు. కేసీఆర్ 14 సంవత్సరాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ తలసరి ఆదాయం దేశంలోనే ప్రథమ స్థానానికి చేరుకుందన్నారు. రైతు పెట్టుబడి సహాయం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనతో తలసరి ఆదాయంలో రాష్ట్రం నాల్గవ స్థానానికి, జీడీపీలో 13వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు.



రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, విద్యార్థినులు

రిలే నిరాహార దీక్షకు మద్దతు

నవీపేట: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నిరాహార దీక్ష చేస్తున్న నిరుపేదలకు పలువురు సోమవారం సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సూచించిన వారి అనుచరులకే ఇళ్లు మంజూరయ్యాయని, అసలైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసే వరకు ఆందోళనలు చేపడుతామని పలు పార్టీల నేతలు హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు తెద్దు పోశెట్టి, అబ్బన్న, లోకం నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్, పిల్లి శ్రీకాంత్, రాజేంద్ర కుమార్ గౌడ్, ఆనంద్, మైస పోసాని, సీపీఎం నాయకులు నాయక్‌వాడీ శ్రీనివాస్, దేవేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో తిరంగా ర్యాలీ



రుద్రూర్: ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో పొతంగల్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాత పొతంగల్ హన్మాన్ ఆలయం వద్ద నుంచి పొతంగల్ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలు ఉన్నారు.

నేటి చిత్రం

నెలరోజులైనా.. చెత్త తొలగించరేం?



నవీపేట: జన్నేపల్లిలో నెలరోజుల కిందట మురికి కాలువలను శుభ్రం చేశారు. అందులోని చెత్తను రోడ్డు పక్కన అక్కడే వేశారు. చెత్తను తీసుకెళ్లకపోవడంతో వాటిపై పిచ్చి మొక్కలు మొలిశాయి. వర్షాకాలం ఆరంభంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో వాటిని తొలగించాలని కోరుతున్నాం.

– ఆడెపు నాగరాజు, జన్నేపల్లి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రైతుబజార్‌లో సోమవారం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాను సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంట్లో తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలు వారం రోజుల పాటు రైతు బజార్‌లో విక్రయిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మేళాను సందర్శించి తయారు చేసిన వంటకాలను కొనుగోలు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఆర్వో ఉమాదేవి, సానిటరి ఎస్సై గజానంద్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్, టీపీవో అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మేళాను ప్రారంభించి వంటకాలను కొనుగోలు చేస్తున్న కమిషనర్ రాజు

'నిధుల మంజూరుకు కృషి చేస్తా'

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి హామీ ఇచ్చారు. ఆలూర్ మండల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపడుతున్న నేపథ్యంలో యువకులు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. నేతలు ముక్కెర విజయ్, వై సాయా రెడ్డి, క్లెం మోహన్ రెడ్డి, డీ శ్రీనివాస్, మల్లేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సమాచారం..

6న జంబి హనుమాన్ కాంప్లెక్స్ మడిగెలకు వేలం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబి హనుమాన్ కాంప్లెక్స్ మడిగెలకు ఈ నెల 6న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రవీందర్ సోమవారం తెలిపారు. కాంప్లెక్స్ నెంబర్-2లో 1, 3, 4, 5, 6, 7, 8, కాంప్లెక్స్ నెంబర్-3లో 2, 3, 4, 8 షాపులకు వేలం పాట చేపడుతున్న ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రూ.10వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బాల్కొండ: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని కిసాన్‌నగర్, బాల్కొండ గ్రామాల్లో మంగళవారం, బుధవారం వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బాల్కొండ ట్రాన్స్‌కో ఏఈ కిషన్ సోమవారం తెలిపారు. విద్యుత్ సరఫరా ఫీడర్లకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు మరమ్మతులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

నేటి భూభారతి రెవెన్యూ సదస్సులు

నందిపేట్/వేల్పూర్/పెర్కిట్ : నందిపేట, వేల్పూర్, ఆలూరు, ఆర్మూర్ మండలాల్లోని వివిధ గ్రామాలలో మంగళవారం నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయా మండలాల తహసీల్దార్లు బి.సంతోష్, శ్రీనివాస్, రమేశ్, సత్యనారాయణలు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులలో దరఖాస్తు ఫారాలలో తమ సమస్యలను వివరిస్తూ సమర్పించాలన్నారు. విచారణ జరిపి భూ సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం రాంపూర్, మగ్గిడి గ్రామాల్లో ఈ నెల 3న సదస్సులు నిర్వహిస్తున్నారు.

బోధన్, బాల్కొండ పరిధిలో..

బోధన్/బాల్కొండ : బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో, బాల్కొండ, ముప్కాల్ మండల పరిధిలో నేటి నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ముప్కాల్ తహసీల్దాల్ ముంతాజొద్దీన్ సోమవారం తెలిపారు. సదస్సుల షెడ్యూల్‌ను మండలాల తహసీల్దార్‌లు ప్రకటిస్తారని వెల్లడించారు.

రెవెన్యూ సదస్సులు జరిగే గ్రామాలు

తేది	నందిపేట	వేల్పూర్	ఆలూరు	రుద్రూర్
03న	వన్నెల్, సిద్దాపూర్	కోమన్‌పల్లి, వెంకటాపూర్	మిర్దాపల్లి	సిద్దాపూర్, బొప్పాపూర్
04న	జోర్‌పూర్, కుద్వాన్‌పూర్	సాహెబ్‌పేట్, అమీనాపూర్	మచ్చర్ల	రాయకూర్, అంబం (ఆర్)
05న	శాపూర్, నందిపేట్	అంక్సాపూర్, కుకునూర్		రాణంపల్లి, అక్బర్‌నగర్
06న	మాయాపూర్, బజార్‌కొత్తూర్	వాడి, కొత్తపల్లి	ఆలూర్	చిక్కడపల్లి, రుద్రూర్
09న	ఉమ్మెడ, బాద్గుణ	జాన్కంపేట్, పచ్చలనడ్కుడ	దేగాం	కొండాపూర్
10న	సీహెచ్, కొండూర్, తల్వేద	మోతె, అక్లూర్	గగ్గుపల్లి	లింగంపల్లి
11న	లక్కంపల్లి, చింరాజ్‌పల్లి	పడగల్, పోచంపల్లి	గుత్ప	
12న	అయిలాపూర్, కంఠం	లక్కోర, వేల్పూర్		
13న	వెల్మల్, మల్లారం	రామన్నపేట్		

సినిమా

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-3 కరాటే కిడ్ లెజెండ్స్-11.20, 5.10.35 ఖలేజా-1.35, భైరవం-7.25

స్క్రీన్-4 భైరవం-10.25, 4.20, 10.15 సింగిల్-1.35, 7.30

మాంసం ధరలు (రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,600	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	90,095		

- నిజామాబాద్ బిజినెస్